# STUAP

# రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్

## The State Teachers' Union, Andhra Pradesh

STU

H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3, Ph : 0866 - 2578959

డి.దేవరత్నం, S.A (M)
Z.P.High School, బ్రహ్మణపల్లి
99494 07437

ఆర్.వెంకటరెడ్డి, S.A (SS)
Z.P.High School, పిడుగురాళ్ళ
96662 42959


## సి.పి.యస్.ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్ పొందు విధి-విధానాలు

సమైక్య ఉపాధ్యాయుల ఉద్యమ ఫలితాల వలన ఆనారోగ్య కారణాలపై ఉద్యోగ విరమణ ఉద్యోగికి ఇన్‌వాలిడేషన్ పెన్షన్ / మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యుల యొక్క ఉపయోగార్ధం ఫ్యామిలీ పెన్షన్లు క్రింద తెలుపబడిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా సాధించుకోవడం జరిగింది.

1. జి.ఓ.యం.యస్.నెం: 62 ఫైనాన్స్, తేది.07-03-2014. (పదవీ విరమణ, రాజీనామా మరియు ఉద్యోగి మరణానంతరం సిపిఎస్ మొత్తము విత్‌డ్రా చేసుకునే పద్ధతులు)

2. జి.ఓ.యం.యస్.నెం: 121 ఫైనాన్స్, తేది.18-07-2017. (సిపిఎస్ ఉద్యోగులకు ఇన్‌వాలిడేషన్ పెన్షన్ & మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరు ఉత్తర్వులు)

3. జి.ఓ.యం.యస్.నెం : 47 ఫైనాన్స్, తేది.20-04-2018. (ఇన్‌వాలిడేషన్ పెన్షన్ & మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరుపై సమగ్ర విధి విధానాలు)

4. డైరక్టర్ ఆఫ్ ట్రెజరీస్ & అకౌంట్స్, ఆం.ప్ర, అమరావతి, ఇబ్రహీం పట్నం వారి సర్కులర్ మెమో నెం. యఫ్ 2/3058/2013, తేది.01-08-2018. (ఇన్‌వాలిడేషన్ పెన్షన్ & మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ పెన్షన్ చెల్లింపులో పాటించవలసిన ట్రెజరీ వారి సూచనలు)

**నియమ నిబంధనలు :**

1.ఉద్యోగి మరణించిన తదుపరి పెన్షన్ మంజూరు చేయు అధికారి అర్హతగల కుటుంబ సభ్యుల ఆర్జీ ప్రకారం తక్షణం పెన్షన్, గ్రాట్యుటీ ప్రతిపాదనలను అకౌంటెంట్ జనరల్, ఆం.ప్ర. వారికి పాత పెన్షన్, గ్రాట్యుటీ విధానంలోనే ప్రతిపాదనలు పంపుకొనవలెను.

2.అదే విధంగా 4వ తరగతి ఉద్యోగులు, పోలీస్ కానిస్టేబుల్స్, ఫారెస్ట్ గార్డ్స్ లాంటి క్రింది స్థాయి ఉద్యోగుల విషయంలో జిల్లా స్థాయిలో జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ అడిట్ వారికి, అమరావతి రాజధాని పరిధిలో పని చేస్తున్న వారికి రాష్ట్ర స్టేట్ ఆడిట్ కార్యాలయంలోని ఆడిట్ అధికారి గారికి విధిగా పంపుకొనాలి.

3. పెన్షన్, గ్రాట్యుటీ మంజూరు అయిన తదుపరి వెంటనే ఫారం నెం 103 జి.డి.కి అవసరమైన అనుబంధ ధృవపత్రములు జతపరచి మరియు డైరక్టర్ ఆఫ్ ట్రెజరీస్ & అకౌంట్స్, ఆం.ప్ర, వారి సూచనలు మేరకు సంబంధిత అనెగ్జరు - 1,2,&3నందు సమాచారంను అర్హత గల సంబంధిత ఉద్యోగి ఫ్యామిలీ మెంబరు నమోదు పరచి డ్రాయింగ్ అధికారి వారి ద్వారా ఉద్యోగి మరణించిన తేది నాటికి వారి యొక్క ప్రాన్ ఖాతా నందు జమచేయబడిన మొత్తమును సంబంధిత ట్రెజరీ అధికారి యొక్క అకౌంటుకు బదిలీ అగు విధంగా సంబంధిత ట్రెజరీ అధికారికి ప్రతిపాదనలు విధిగా సమర్పించవలెను.

4. ప్రతిపాదనలపై సంబంధిత ట్రెజరీ అధికారి సి.ఆర్.ఎ. (సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజన్సీ) సిస్టమ్‌లో ఫ్యామిలీ పెన్షన్ ఆప్షన్‌లో సంబంధిత సమాచారం నింపి, ముఖ్యంగా ట్రెజరీ అధికారి యొక్క బ్యాంక్ అకౌంట్ వివరాలు నమోదు చేసి సబ్‌మిట్ చేయాలి. అందులో ట్రెజరీ అధికారి యొక్క బ్యాంకు అకౌంటు వివరాలు ఇవ్వాలి. వెంటనే ఒక క్లెయిమ్ ఐ.డి.నెంబరు జనరేట్ అవుతుంది. ఈ ఐ.డి. నెంబరుపై ఖజానాధికారి ధృవీకరించి, ఫారం నెం : 103 జి.డి.ని ప్రింట్ తీసి అనెగ్జరు - 1,2,& 3లపై సంతకం చేసి, సంబంధిత ధృవపత్రాలను జతపరచి సి.ఆర్.ఎ., యన్.యస్.డి.యల్, ముంబయి వారికి రిజిష్టరు పోస్టు ద్వారా పంపవలెను.

5. సి.ఆర్.ఎ, ముంబయి వారు ట్రెజరీ అధికారి పంపించిన ప్రతిపాదనలను పరిశీలించి ఉద్యోగి లేదా మరణించిన ఉద్యోగి ఖాతాలోని జమ కాబడిన మొత్తము ట్రెజరీ అధికారి బ్యాంకు అకౌంటుకు తగు చర్యల నిమిత్తం బదిలీ చేస్తారు.

6. పై విధంగా బదిలీ చేయబడిన మొత్తాన్ని ట్రెజరీ అధికారి 0071-01-06 పద్దుకు చలానా ద్వారా సి.ఎఫ్.యం.యస్. విధానంలో జమచేసి సంబంధించిన సమాచారము యన్.పి.యస్. పోర్టల్ నందు నమోదు చేసి పెన్షన్ బట్వాడా నిమిత్తం జిల్లా ట్రెజరీ అధికారి వారికి పంపగా వారి ఆదేశానుసారం మాత్రమే పెన్షను చెల్లించాలి.

7. పై విధంగా సంబంధిత ట్రెజరీ అధికారి చేసిన ప్రతి విషయమును వారి కార్యాలయం నందు అనెగ్జరు-4లోని తెలుపబడిన 14 కాలముల నందు ఎప్పటికప్పుడు నింపి ధృవీకరించి వాచ్ రిజిష్టరు నిర్వహించవలెను.

8. ఆనారోగ్యకారణాలపై ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఇన్‌వాలిడేషన్ పెన్షన్ లేదా చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ పెన్షను కాని సి.పి.యస్ ప్రాన్ ఖాతాలో ఉన్న చందా మొత్తము ప్రభుత్వ ఖాతాకు (0071-01-06) పూర్తిగా జమ చేసిన తరువాత మాత్రమే పెన్షన్ చెల్లించబడుతుందని గమనించాలి.

# C.P.S CONTRIBUTION నుండి పాక్షిక ఉపసంహరణ

Cir.Memo No.F2/3058/2013, Dated : 29/10/2018 of DTA., AP., Amaravathi వారి యొక్క సమగ్రమైన సూచనలు అనుసరించి ఉద్యోగి యొక్క ప్రాన్ అకౌంటు నందు జమకాబడిన 10% ఉద్యోగి కంట్రిబ్యూషన్ మొత్తం నుండి( ప్రభుత్వ కంట్రిబ్యూషన్ 10% మినహాయించి) పాక్షిక ఉపసంహరణ మొత్తము 25% మించకుండా మాత్రమే క్రింద తెలుపబడిన నియమ నిబంధనలు అనుసరించి మరలా తిరిగి చెల్లించే విధంగా లేకుండా పొందేందుకు వెసులుబాటును ఉపాధ్యాయ సంఘాల ప్రాతినిధ్యం మేరకు ప్రభుత్వం ఈ అవకాశము కల్పించింది.

**నిబంధనలు :**

1) నూతన పెన్షన్ స్కీములో చేరిన కనీసం 3 సం॥ల పూర్తి కాబడిన వారే అర్హులు.

2) చందాదారుడు చెల్లించిన దానిలో ధరఖాస్తు చేసే నాటికి వారి ఖాతాలో జమకాబడియున్న దానిలో 25% వరకు మాత్రమే పాక్షిక ఉపసంహరణకు అవకాశం కలదు.

3) ఏదైనా నివాసం చందాదారుని పేర గానీ లేక జాయింటుగా కలిగి యున్నచో, గృహ నిర్మాణం నిమిత్తంగా లేక ప్లాట్ కొనుగోలు నిమిత్తంగా ఉపసంహరణకు అవకాశము లేదని గమనించాలి.

4) చందా దారుడు తన సర్వీసు మొత్తంలో గరిష్టంగా మూడు సార్లు మాత్రమే ఉపసంహరణకు అనుమతిని యిస్తారు.

5) చందా దారుడు అనారోగ్యంతో బాధపడుచున్న సంధర్భంలో వారి కుటుంబ సభ్యులలో ఎవరైనా చందాదారుడు తరపున ధరఖాస్తును సంబంధిత అధికారులకు సమర్పించవచ్చును.

6) పాక్షిక ఉపసంహరణకు ఫారం నెం : 601 PW ద్వారా మాత్రమే సమర్పించవలసి యున్నది.

**పాక్షిక ఉపసంహరణ ఏ అవసరం నిమిత్తం & జత పరచవలసిన ధృవపత్రములు**

1) పిల్లల ఉన్నత చదువుల నిమిత్తం – చట్టబద్దంగా దత్తత తీసుకున్న పిల్లలకు కూడా వర్తిస్తుంది. (Attested copy of admission letter of the institute along with Fee Schedule)

2) పిల్లల వివాహ ఖర్చుల నిమిత్తం – చట్టబద్దంగా దత్తత తీసుకున్న పిల్లలకు కూడా వర్తిస్తుంది. (Self – Declaration (annexed herewith))

3) గృహ నిర్మాణం నిమిత్తం లేదా ప్లాట్ కొనుగోలు నిమిత్తం.

Attested copy of Title documents of the Property, Approved Plan and Self-declaration (or) Loan offer letter from a housing finance company / Bank; and self-declaration (annexed herewith)

4) చందా దారుడు, భార్య, పిల్లలు, చందా దారుని మీద ఆధారపడిన తల్లిదండ్రులకు క్రింద తెలుపబడిన వైద్య ఖర్యుల నిమిత్తం.

(Certificate form Doctor)

1)Cancer, 2) Kidney Failure, 3) Primary Pulmonary Arterial Hypertension, 4)Multiple Sclerosis, 5) Major Organ Transplant, 6) Coronary Artery Bypass Graft, 7) Aorta Graft Surgery, 8) Heart Valve Surgery, 9)Stroke, 10)Myocardial Infarction, 11) Coma, 12) Total blindness, 13) Paralysis, 14) Accident of Serious / Life threatening nature 15) any Other critical illness of a life threatening nature as stipulated in the circulars, guidelines or notifications issued by the authority from time to time.

5)చందా దారుడు మానసిక, శారీరక, అనారోగ్య కారణాల దృష్ట్యా అశక్తుడైనపుడు (Certificate from Doctor; and expenses vouchers.)

పై తెలుపబడిన అవసరాల దృష్ట్యా సంబంధిత ప్రొఫార్మా 601 PW నందు వివరాలు నింపి, అవసరమైన డాక్యుమెంట్లు జతపరచి, సంబంధిత నోడల్ అధికారుల ద్వారా ఆన్‌లైన్‌లో క్రింద తెలుపబడిన ప్రకారంగా CRA, Mumbai వారికి ఆఫ్‌లైన్‌లో తగుచర్య నిమిత్తం ప్రతిపాదనలు సమర్పించాలి.

1) డి.డి.ఓ. గారికి సంబంధిత ఉద్యోగి ఆన్‌లైన్‌లో CRA సిస్టమ్‌లో విత్‌డ్రాచేయు శాతము, ఏ కారణము ద్వారా విత్‌డ్రా చేయుచున్నారో, బ్యాంకు అకౌంటు వివరాలు తప్పనిసరిగా నమోదుపరచి, సంబంధిత ప్రొఫార్మా నందు సిగ్నేచర్ చేసి, సంబంధిత ధృవపత్రాలను జతపరచి ఫిజికల్‌గా సంబంధిత డి.డి.ఓ.కు విధిగా సమర్పించవలయును.

2) సంబంధిత డి.డి.ఓ అన్ని ధృవపత్రములను క్షుణ్ణంగా పరిశీలించి కవరింగు లెటరుతో ఫిజికల్‌గానే సంబంధిత ట్రెజరీ అధికారి వారికి డూప్లికేట్‌లో ప్రతిపాదనలు సమర్పించాలి.

3) సంబంధిత ట్రెజరీ అధికారి కూడా అన్ని ధృవపత్రములను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్‌లైన్‌లో ఆథరైజేషన్ చేసి, సంబంధిత ఒక సెట్ ప్రతిపాదలను తగుచర్యనిమిత్తం CRA, Mumbai వారికి ఫిజికల్‌గానే పంపవలెను. ట్రెజరీ అధికారి ఈవివరాలు అన్నియూ వాచ్‌రిజిష్టరు నందు నమోదుచేయాలి.

4) CRA, Mumbai వారు ప్రతిపాదనలను పరిశీలించి డైరక్టుగా సంబంధిత ఉద్యోగి బ్యాంకు అకౌంటు నందు ఎలక్ట్రానిక్ సిస్టమ్ ఆన్‌లైన్ ద్వారా జమ చేయుదురు.

**రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆం.ప్ర., గుంటూరు జిల్లా శాఖ అభినందనలతో...**